## వైభవంగా శ్రీరాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు



స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే.

**కొడంగల్, ఆగస్టు14ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని బ్రహ్మణవీధిలో వెలసిన శ్రీరాఘవేంద్ర స్వామివారి ఆలయంలో ఆలయ అర్చకులు అక్కి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో భక్తులు గత మూడురోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధనోత్స వాల్లోపాల్గోంటూ స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి పాల్గోని పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతంతో అభిషేకం, విషేష పూల అలంకరణ, దూప, దీప నైవేద్యాలు సమర్పిం చారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గోని తమ గోత్రనామాలతో స్వామివారికి అర్చనలతో మంగళ హారతులు అందిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పాల్గోన్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలతో ఆశీర్వచనాలు అందించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, అదనపు కలెక్టర్

**- 17న ప్రారంభం..సిఎం కెసిఆర్ రాక -ఏర్పాట్లను పరిశీలించిన వైనం**



మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్‌రావు, వివేకానంద, భేతి సుభాష్‌రెడ్డి, గాంధీ, అదనపు కలెక్టర్ శ్యాంసన్, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14, ప్రభాతవార్త**



నూతన కలెక్టరేట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జిల్లా అదనపు కలెక్టర్ తదితరులు

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెల 17వ తేదీన సిఎం కెసిఆర్ విచ్చేసి ప్రారంభిస్తున్నందున ముందస్తు ఏర్పాట్లను పరిశీలించటానికి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, ప్రభుత్వ విఫ్ ఎకె గాంధీ, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్‌రావు, వివేకానంద, భేతి సుభాష్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంసన్‌లు విచ్చేసి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లిలో నిర్మిం చిన జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని వారు సందర్శించి ఏర్పాట్లను పరిశీలిం చారు. సిఎం కెసిఆర్ విచ్చేస్తున్నందున నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించి ఆ తరువాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో బహిరంగసభలో పాల్గొంటున్నందున ఏర్పాట్లను వారు పరిశీలించారు. నూతన కలెక్టరేట్ భవన సముదాయంను వారు కలియ తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. దీనికి ముందుగా వారు జిల్లా టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో సిఎం రాక సందర్భంగ కలిసి చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యాంసన్, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనకు భారీ బందోబస్తు

- 1600మంది సిబ్బందితో నిఘా
- వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాటు
- వికారాబాద్ నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ ఆంక్షలు
- జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పర్యటనకు పోలీసు శాఖ ఆద్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. సీఎం పర్యటనలో భాగంగా సుమారు 1600మంది పోలసు అధికారులు, సిబ్బందితో నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లా సిబ్బందితో పాటు మహబూబ్‌నగర్, గద్వాల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, నల్గొండ, సూర్యపేట్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుండి నలుగురు ఎస్పీలతో పాటు 6మంది అదనపు ఎస్పీలు, 14మంది డిఎస్పీలు, 63మంది సీఐలు, 146మంది ఎస్ఐలు, మిగతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. అదేవిదంగా 7 స్పెషల్ పార్టీ టీంలు కూడ బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. సీఎం పర్యటనకు వచ్చే అన్ని రూట్లలో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా జిల్లాలోని వివిద ప్రాంతాలనుండి వచ్చే నాయకులు, కార్యకర్తల వాహనాల పార్కింగ్‌కు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



ఆలంపల్లి, నవాబ్‌పేట్, తాండూరు నుండి వచ్చే వాహనాలు ఎన్‌టిఆర్ చౌరస్తా మీదుగా ఎన్నెపల్లి ఎక్స్ రోడ్ నుండి బృంగీ స్కూల్, ఎల్లమ్మ, చెన్నమ్మ తోటలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, చేవెళ్ల, మన్నెగూడ మీదుగా వచ్చే వాహనాలు మహావీర్ హస్పిటల్ వైపు నుండి ప్రకాష్ నగర్, టీచర్స్ కాలనీలో, కోడంగల్, పరిగి, నస్కల్ నుండి వచ్చే వాహనాలు డిటిసి, జెడ్పి న్యూ బిల్డింగ్ ఏరియా, పాత హెలిప్యాడ్‌లలో పార్కింగ్ చేయాలని తెలిపారు. ముఖ్యమైన నాయకులు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, చైర్‌పర్సన్ తదితరులు నూతన కలెక్టరేట్ దగ్గరలో ఉన్న వెంచర్‌ను పార్కింగ్ కోసం కేటాయించడం జరిగిందని వివరించారు. అదేవిదంగా సీఎం పర్యటనలో భాగంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్ట్స్ చేయడం జరిగిందని తెలిపారు. 16వ తేదిన పరిగి, నస్కల్ వైపు నుండి వికారాబాద్‌కు వచ్చే వాహనాలకు ప్రవేశం లేదని, హైదరాబాద్ నుండి తాండూరుకు వచ్చే వాహనాలను మన్నెగూడ మీదుగా మళ్ళించడం జరుగుతుందని వివరించారు. అదేవిదంగా సిఎం పర్యటన కార్యక్రమానికి వచ్చే వివిఐపిలు, విఐపిలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు తమకు జారీ చేసిన పాస్‌లను తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు. పాస్‌లు లేని వారికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు అవగాహన చేసుకొని పోలీసులకు సహాకరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్పీ తెలిపారు.

## నేడు స్వాతంత్ర్య దినోత్సవం

**-కలెక్టరేట్ వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నందున జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. సోమవారం ఉదయం 10గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆరంభం కానున్నాయి. దీనికి ముఖ్య అథితిగా రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఆతరువాత పోలీసుల నుంచి గౌరవందనం, మంత్రి సందేశం, ఉత్తమన ఉద్యోగులకు అవార్డుల ప్రధానం, స్టాళ్ల సందర్శన, వందన సమర్పన కార్యక్రమం జరుగునుంది. దీనికి సంబంధించి కలెక్టరేట్ వద్ద సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా చేపట్టారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడకుల ఏర్పాట్లు జరిగిన దృశ్యం

# ఘట్‌కేసర్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**-అమ్మవార్లకు పూజలు..తొట్టెల ఊరేగింపు**

**ఘట్‌కేసర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బోనాల సందర్భంగా గ్రామదేవతల ఆయాలను మామిడి, వేప కొమ్మలు, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అంబేద్కర్‌నగర్, బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, నాగులమ్మ, కెఎల్‌ఆర్‌నగర్, శివారెడ్డిగూడ, మారుతీనగర్ తదితర కాలనీలోని అమ్మవార్లకు ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహంకాళీ, పోచమ్మ, మైసమ్మ, పెద్దమ్మ, రేణుకా ఎల్లమ్మ, ఈదమ్మ దేవాలయాలకు ప్రజలు బోనాలు తెచ్చారు. డప్పుశబ్దాలు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాల మధ్య పసుపు, కుంకుమ బొట్లు, వేపాకులతో తయారు చేసిన బోనాల ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. పట్టణంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పలు చోట్ల పెద్ద సంఖ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సాయంత్రం కొందరు నిర్వహకులు బ్యాండ్ మేళాలతో అమ్మవార్లకు ఫలహారం బండి, తొట్టెల ఊరేగించి సమర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్య యాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు కుటుంబసమేతంగా పలు ఆలయాలను సందర్శించి అమ్మవారికి పూజలు చేసి బోనం, వడిబియ్యం సమర్పించుకున్నారు. మున్సిపల్ టిఆర్‌ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మైసమ్మగుట్ట చైర్మన్ మామిండ్ల చిత్తారి, కౌన్సిలర్లు అంజనేయులు, అనురాధ, శశికళ, మల్లేశ్, పద్మారావు, వసంత, నరేశ్‌యాదవ్, నర్సింగ్‌రావు, రవి, కోఆప్షన్‌సభ్యురాలు అరుణ, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో మహంకాళీ అమ్మవారికి భక్తుల పూజలు



బోనంతో ఆలయానికి వెళ్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

## మేడ్చల్‌లో ఘనంగా గడిమైసమ్మ తల్లి భోనాలు

**-అమ్మవారిని దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి**



మేడ్చల్‌లో గడిమైసమ్మ తల్లిని దర్శించుకుంటున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**
మేడ్చల్‌లో ప్రసిద్ది గాంచిన గడిమైసమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారు ప్రజలకు ఆయూరారోగ్యాలు సమకూర్చాలని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్‌లోని గడి మైసమ్మ దేవాలయంలో భోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వయించారు. ఈ సందర్బంగా మంత్రి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి పురాతనమైన గడిమైసమ్మతల్లి దేవాలయంలో ప్రతి యేటా భోనాల జాతరను వైభవంగా జరుపుకోవడంవిషేశంగా నిలుస్తుందని అన్నారు. దేవాలయంలో సౌకర్యాల వసతి ఏర్పాటు చేస్తామని ఈ సందర్బంగా తెలిపారు. భోనాల జాతర సందర్బంగా పట్టణ ప్రజలు, భక్తులు ఉదయంనుంచే అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అదే విదంగా మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం వివిద యువజన సంఘాల ఆధ్వర్యంలో బారిగా ఫలహారం బండి ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ వైపు సిఎం కెసిఆర్ అడుగులు

**-సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**నందిగామ ఆగస్టు14, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనే ప్రధాన లక్ష్యంతోనే సిఎం కెసిఆర్ ఆరోగ్యానికి పెద్దపీట వేశారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రమైన నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో అర్హులైన బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యానికి గురైవేర్వేరు సంఘటనలో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లి ఆరోగ్యం మెరుగైన వారందరూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, టిఆర్ఎస్ కార్యకర్తలకు పంద్రాగస్టు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ ఎంపిపి ఎం.శివ శంకర్ గౌడ్, సర్పంచులు జిల్లె వెంకట్ రెడ్డి, ఎనుగొండ రమేష్ గౌడ్, జెట్టావత్ రాజు నాయక్, గోవింద్ అశోక్, స్వామి, జేకే నర్సింలు, జెట్ట కుమార్, చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్, మాజీ చైర్మన్ విఠల్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి, నాయకులు ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్, పాల్మకుల పెంటయ్య గౌడ్, బుయ్యని వీరేందర్ గౌడ్, కాట్నం శ్రీశైలం, పట్వారీ శ్రావణ్, ఎఎంసి డైరెక్టర్ విస్లావత్ గోపాల్, కిషన్ నాయక్, రవి నాయక్, చంద్రు, తోట భాస్కర్, గోవు రవి కుమార్, ఆవుల ఆంజనేయులు, గోవిందు శ్రీను, తుప్పుడు కిష్టయ్య, ఆయా గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



నందిగామలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితుడు చంద్రు నాయక్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యే

# మున్సిపల్ వ్యవహారాల్లో తమ జోక్యం ఉండదు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
మున్సిపల్ పాలనా వ్యవహారాలలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల జోక్యం ఉండదని మహేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికారాబాద్, తాండూరు మున్సిపాలిటీల అభివృద్ధి విషయంలో చైర్‌పర్సన్లకు కమిషనర్లు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. చైర్‌పర్సన్ల రాజీనామా ఒప్పందం వ్యవహారంలో కూడా మితిమీరిన ఒత్తిడి తగదన్నారు. గతంలో ఎంఐఎంతో పొత్తు ఉన్నందున ఫిఫ్టీఫిఫ్టీపై ఒప్పంద పద్ధతి జరిగిందని, ఇప్పుడు టీఆర్ఎస్ నేతల మధ్య పోటీ ఉండరాదని సూచించారు. కరోనా వల్ల ఎమ్మెల్యేలు సరిగా పనిచేయలేకపోయారని, అదే విధంగా మున్సిపల్ చైర్‌పర్సన్లు కూడా ఉన్నారని ఆయన అన్నారు. అందుకే వారి పదవి వ్యవహారంలో మితిమీరిన రాజకీయ జోక్యం అవసరం ఉండదన్నారు. ఒప్పంద పద్ధతిన చైర్‌పర్సన్లను ఎన్నుకున్న మున్సిపాలిటీలు రాష్ట్రంలో చాలా ఉన్నాయని, అధిష్టానం ఆదేశిస్తేనే వారందరూ ఒకేసారి పదవి నుంచి తప్పుకొంటారని తెలిపారు. అయితే, స్థానిక సంస్థల వ్యవహారంలో అధిష్టానం కూడా మితిమీరిన ఒత్తిడి చేయడం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలు నిర్ణీత గడువులోనే వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్సీ అన్నారు. ఈసారి కూడా టీఆర్ఎస్ నుంచి తానే బరిలో ఉంటానని ఉద్ఘాటించారు. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇస్తామని స్వయంగా సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. ఆ గెలుపు గుర్రాలలో తాను కూడా ఉంటాననే విశ్వాసం తనకుందని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రవిందర్‌గౌడ్, పీఏసీఎస్, ఎఫ్ఏసీఎస్ చైర్మన్లు సురేందర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అజయ్‌ప్రసాద్, కౌన్సిలర్లు శోభారాణి, జుబేర్‌లాల, వడ్డె శ్రీనివాస్, బందెప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి.

## ముువ్వన్నెల జెండా ర్యాలీలో పాల్గొన్న ఈటల

**-300 ఫీట్ల మూడు రంగుల జెండా బైక్ ర్యాలీ**

**శామీర్‌పేట, ఆగస్టు 14, ప్రభాతవార్త**
స్వతంత్ర భారత మువ్వెన్నల జాతీయ పతాకం బైక్ ర్యాలీలో మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలానికి చేరుకున్న అతిపెద్ద జాతీయ పతాకం, బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం నుంచి శామీర్‌పేట మీదుగా తూంకుంటలోని స్వామి వివేకానంద విగ్రహం వరకు 300పీట్ల జాతీయ పతాకంతో అతి పెద్ద బైక్ ర్యాలీ కార్యక్రమం కొనసాగింది. 75సంవత్సరాలు పూర్తి సందర్భంగ స్వతంత్ర భారత దేశంలో వజ్రోత్సవాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిలో పార్టీలకు అతీతంగ పలువురు నాయకులు, యువకులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. దీనిలో బిజెపి రాష్ట్ర నాయకులు పి.మోహన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, ఎంసిపల్లి మండల అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, తూంకుంట మున్సిపాల్టీ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహ్మరెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్, జిల్లా నాయకులు వి.సాయిబాబుగౌడ్, పలువురు బిజెపి, బిజెవైఎం నాయకులు, పలువురు యువకులు, తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల మీదుగా మువ్వెన్నల జెండాతో బైక్ ర్యాలీ జరగటం దేశభక్తిని చాటుకుందని చెప్పవచ్చు.



శామీర్‌పేట మండలంలో భారీ తిరంగ జెండా బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, పాల్గొన్న రాష్ట్ర నాయకులు మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, పలువురు నాయకులు

### రేపటి నుంచి వజ్రోత్సవ క్రీడా పోటీలు

**ఘట్‌కేసర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఈనెల 16, 17 తేదీల లో 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా జోనల్‌స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు జోనల్ కార్యదర్శి వ్యాయామ ఉపాధ్యాయులు కె.శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16,17 తేదీలలో ఘట్‌కేసర్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు ఘట్‌కేస ర్, మేడిపల్లి మండలాల పరిధిలోని ప్రభు త్వ, ప్రైవేటు పాఠశాలల విద్యా ర్థిని, వి ద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈక్రీడా సమాచారం కోసం జడ్పీహెచ్‌ఎస్ పిడి వినోద్ కుమార్8374461481, ఎదులాబాద్ జడ్పీహెచ్‌ఎస్ పిఇటి తిరుమల్‌రెడ్డి 98495 90306లను సంప్రదించాలని సూచించారు.

### క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడతాయి : ఎంపీడీఓ

**దౌల్తాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**
క్రీడలు మనిషికి శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని మండల ఎంపీడీఓ తిరుమలస్వామి అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు కార్యలయ సిబ్బందికి మండల ఎంపీడీఓ తిరుమలస్వామి ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... క్రీడలు ఆడటం ద్వారా శారీరకంగా, మానసీకంగా ఎంతో మేలు చేకూరుతుందని, మనిషి ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవీందర్, సూపరిండెంట్ రాజమల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ చిన్నస్వామి, కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు తదితరలు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న కార్యాలయ సిబ్బంది

## దోపిడీ దౌర్జన్యాలు రూపుమాపాలి : వీర్లపల్లి శంకర్

**కొత్తూరు, ఆగస్టు 14, (ప్రభాతవార్త) :**
ఎందరో మహావీరులు సాధించిన స్వాతంత్ర్యాన్ని కొందరు మాత్రమే అనుభవిసుతన్నారని పేద వాళ్లను దోపిడి చేసి దాచుకుంటున్నారని, దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయని, అందుకే సమాజంలో సమానత్వం రావాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రధాన సిద్దాంతమని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించింది. ఆదివారం కొత్తూరు పురపాలికలో తిమ్మాపూర్, స్టేషన్ తిమ్మాపూర్, కుమ్మరి గూడ మీదుగా పాదయాత్ర కొనసాగించారు. ఆయా గ్రామాల్లో వీర్లపల్లి శంకర్‌ను పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాదయాత్ర ఉద్దేశించి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... భారత దేశంలో స్వాతంత్ర్యం వచ్చాక కొంత మంది దోపిడీ దారులే దేశాన్ని దోచుకుతింటున్నారని, దౌర్జన్యాలు మితిమీరిపోయాయనని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశానికి ఒక దశ దిశ నిర్దేశించిన కాంగ్రెస్ పార్టీ పాలన తరరావత దేశంలో ఇప్పుడు దోపిడీ దారులు అధిక మయ్యారని పేద ప్రజలను పీల్చుకు తింటున్నారని విర్శించారు. పేద ప్రజలు సార్వభౌమత్వానికి చిహ్నంగా మారాలన్నదే త ఆశయని అన్నారు. అందుకే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రజలందరికీ సమాన న్యాయం జరిగేందుకు రాజ్యాంగాన్న నిర్మించారని స్పష్టం చేశారు. ప్రస్తుత నేపథ్యంలో దేశాన్ని బీజేపీ, రాష్ట్రాన్ని టీఆర్ఎస్ భ్రష్టు పట్టించాయని విమర్శించారు. తెలంగాణ తాగుబోతుల రాష్ట్రంగా మారిందని విమర్శల వర్షం కురిపించారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్న సీఎం హామీ విస్మరించారని, దళితులకు మూడు ఎకరాల పొలం ఏమైందని ప్రశ్నించారు. పేదల కష్టార్జితాన్ని దోచుకోవడానికి, దాచుకోవడానికి ప్రభుత్వం పాటుపడుతుందని ఆరోపించారు. మరో వైపు కేంద్రం పెట్రోల్, డీజిల్, సిలిండర్ ధరలను పెంచి పేదోలను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా నిత్యవసర సరుకుల దరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. ప్రజలు చైతన్యవంతులు కాకపోతే మరిన్ని కష్టాలు తప్పవని అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం తధ్యమని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆడపడుచులు దారి పొడవున వీర్లపల్లి శంకర్‌కు రాఖీలు కట్టారు. ఆజాద్‌కి దిన్ పాదయాత్రలో భాగంగా కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్తూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్‌తో కలిసి కొత్తూరు మండల కేంద్రం నుంచి తిమ్మాపూర్, స్టేషన్ తిమ్మాపూర్, కుమ్మరిగూడ మీదుగా కొనసాగిందని తెలిపారు. పాదయాత్రలో కొత్తూరు మండల ప్రజలు, జిజల్లా ఉపాధ్యక్షుడు రాంరెడ్డి, పలు మండల అధ్యక్షులు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎపీటీసీలు, సింగిల్ విండో ఛైర్మన్లు, కిసాన్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్టీ సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్,, మరియు అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పాదయాత్రలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.



మునిగడపలో జాతీయ గీతాలాపన ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## భారత వజ్రోత్సవ ఫ్లెక్సీల ఏర్పాటు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 3 (ప్రభాతవార్త):** మండల కేంద్రంతో పాటు మునిగడప తదితర గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద ఎస్ఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని, ఆగస్టు 16నజరిగే సామూహిక జాతీయ గీతాలాపనలో పెద్ద ఎత్తున యువత, ప్రజలు పాల్గొని దేశభక్తినిచాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాస్కర్, సత్యనారాయణ, మునిగడప ఉపసర్పంచ్ కుక్కల లావణ్యమల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలు ప్రారంభం



క్రీడాకారులతో ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** వజ్రోత్సవాలలో భాగంగా గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్, శ్రీగిరిపల్లి గ్రామాల్లో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డితో కలిసి ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆటలపోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తులు ప్రాణాలు అర్పించి మనకు స్వతంత్ర ఫలాలను అందించడం జరిగిందన్నారు. అనంతరం ఆటల పోటీ లు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మచ్చేంద్ర, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, అహ్మద్, నిజామొద్దీన్, ఉమర్ పాల్గొన్నారు.

## కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి బండ్ల స్వామి**




మాట్లాడుతున్న బండ్ల స్వామి

**గజ్వేల్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** దుబ్బాకలో జరిగే సిఐటియు మూడవ మహాసభలకు ఆదివారం గజ్వేల్ నుండి 50 మంది ప్రతినిధులు సభకు తరలివెళ్లినట్లు జిల్లా సహాయకార్యదర్శి బండ్ల స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలో కార్మికుల కనీస వేతనాలు రూ. 26 వేలు ఇచ్చేవిధంగా జీఓను సవరించాలని, గజ్వేల్‌లో ఈఎస్ఐ డిస్పెనరీ ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా కల్పించాలని తీర్మానం చేసి వాటి అమలుకు ఉద్యమాలు చేయడానికి నిర్ణయం జరిగిందన్నారు. గజ్వేల్ ప్రాంతం నుండి హాజరైన ప్రతినిధులలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, రాణే పరిశ్రమ ప్రధాన కార్యదర్శి ఎన్.వేణుగోపాల్, గజ్వేల్ సిఐటియు పట్టణ అధ్యక్షుడు రంగారెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు సుధాకర్, రాణే, సత్యసూర్య పరిశ్రమ నాయకులు గ్రామపంచాయతీ నాయకులు, ఆటో యూనియన్, లారీ డ్రైవర్స్ తదితరులు తరలివెళ్లారు.

## సిపిఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

**-మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్**



కరపత్రాలు విడుదల చేస్తున్న మండల అధ్యక్షుడు కొమ్ముల భాస్కర్

**అక్కన్నపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త :** సిపిఐ సిద్దిపేట జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం అక్కన్నపేటలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభలు ఈనెల 17వ తేదీన సిద్దిపేటలో జరగనున్నాయని, సభలకు మండలం నుండి పెద్దఎత్తున తరలి రావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి రాజు, నాయకులు బొడిగె సంతోష్, బైరి శ్రీనివాస్, చిన్న రాజయ్య, సమ్మయ్య, శ్రీనివాస్, కొమురయ్య, స్వామి, పర్శరాములు, మైసయ్య, సతీష్, లింగయ్య పాల్గొన్నారు.

### విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : సర్పంచ్

**కొమురవెల్లి, ఆగస్టు 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ కిట్‌ను రసూలాబాద్ సర ్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ గీతాలాపనకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలి : ఎస్ఐ

**హుస్నాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్వతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా రేపు (మంగళవారం) నిర్వహించనున్న సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమానికి హుస్నాబాద్ మండలంలోని ప్రతీ గ్రామం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొవాలని హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ హుస్నాబాద్ పట్టణ, మండల ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొవాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం రోజున మైక్‌సెట్‌తో ఆటోరిక్షాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 11.30నిలకు హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయగీతాలాపన ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలు పాల్గొనేలా కార్యదర్శులు ప్రజలు అవగాహన కల్పించాలని సూచించారు.

## కరోనా నుంచి కోలుకున్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

**హుస్నాబాద్, ఆగస్టు 14,ప్రభాతవార్త**

ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కరోనా నుండి కోలుకుని ఆదివారం మొదటి సారిగా హుస్నాబాద్‌కు వచ్చిన నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, ఎంపిపి లకావత్ మానససుభాష్, అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిబీలునాయక్, జడ్పిటిసి భూక్యా మంగ్‌శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో హుస్నాబాద్ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు ఘనంగా స్వాగతం పలికి,వేద పండితులతో గుమ్మడి కాయలతో దిష్టి తీయించి శాలువాతో తస్కరించారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**



నిల్వ ఉన్న నీటిలో మందు చల్లిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న

**హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. ఆదివారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 16,5వ వార్డుల్లో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం 10 గంటల పది నిమిషాల కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు తమ పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అంతే కాకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ ఫౌడర్,మాలతీన్,దోమల నివారణ మందు,ఆయిల్ బాల్ స్ప్రే చేయించారు. ప్రతీ ఆదివారం పట్టణ ప్రజలందరూ ఒక పది నిమిషాలు ఇళ్ల పరిసర ప్రాంతాలలో శుభ్రం చేసుకోవాలని,పాత్రలలో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే పది నిమిషాల కార్యక్రమం ద్వార తమతో పాటు ఇంటి పక్కన వారు సైతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యలాంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు జనగామ రత్నమాల రవీందర్‌రావు, భాగ్యరెడ్డి, గోవిందరవి, బొజ్జ హరీష్, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, నాయకులు సది, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...**

హుస్నాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన కొంత మంది గతంలో అనారోగ్యానికిగురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది అయిన ఖర్చులను ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను ఆదివారం హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజితవెంకన్న చేతుల మీదుగా లబ్ధిదారులైన యండి రుబినా రూ. 21 వేలు, లక్ష్మినారాయణ రూ. 36 వేలు, తిప్పర్తి రవిందర్ రూ. 26 వేలు, రాము రూ.14 వేలు, ఠాగూర్ అనూప్ రూ. 44 వేలు, ఎం.శ్రీనివాస్ రూ.26 వేలు,రజిత రూ. 22 వేలు, రేణుక రూ. 26 వేలు, చంద్రకళ రూ. 23,500, అమల రూ. 34,500, వెంకటయ్య రూ. 38 వేలు, కనకయ్య రూ. 60 వేలు, మహేందర్ రూ. 18 వేలు, జి.లత రూ. 60 వేలు, మహేందర్ రూ. 18 వేలు, లత రూ. 60 వేలు, సౌజన్య రూ. 13,500, బాలయ్య రూ. 36 వేల చెక్కులను పంపిణీచేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్లు కొంకటి నళినిదేవి రవి,గోవింద రవి,మిర్యాల రమేష్, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సీపీఐ నాయకులు పవన్

## ప్రజా సమస్యలను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**

**బెజ్జంకి, అగస్టు 14, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. అదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన సీపీఐ పార్టీ 15వ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చి 8 ఏళ్ల గడిచి పోతున్నా ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. దేశ వ్యాప్తంగా రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, యువకులు ఉపాధిలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని టిఆర్ఎస్ సర్కారు అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే సీపీఐ అధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, కిష్టపురం లక్ష్మణ్, బోనగిరి మహేందర్, సంగెం మధు, పర్శ రాములు, మహేష్, సమ్మయ్య, బాలయ్య, చంద్రయ్య, కనకయ్య, పోచయ్య, సదయ్య పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ పేదల పక్షపాతి

**దేవి రవీందర్**

**కొండపాక, ఆగస్టు 14, ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి పేదలకు ఎంతో మేలు చేస్తుందని ఎంపిటీసీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్ అన్నారు. శనివారం లకుడారంలో సీఎం ఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు అందించారు. నాగపూరి బుచ్చవ్వకు రూ॥ 24 వేల, వంకని బాలవ్వకు రూ॥ 17 వేల, కంకనాల భిక్షపతికి రూ॥ 36 వేల, మంజూలకు రూ॥30 వేల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నడన్నారు.

## బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**రామాయంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ నూతన బీడీ కార్మికుల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడి కార్మికులకు జిల్లా కేంద్రంలోని ఈఎస్ఐ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అంతేగాక పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించటం లేదు. ప్రతి జిల్లా కేంద్రంతో పాటు, మండల కేంద్రాల్లో ఈఎస్ఐ ఆసుపత్రులు నెలకొల్పి, వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా బీడి కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు మంజూరు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చినమాట ప్రకారం బీడీ కార్మికులు ఇళ్ల నిర్మించుకోవడానికి రూ. 10 లక్షల మంజూరు చేయాలని, ఈపిఎఫ్ కనీసం రూ. 5 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ప్రధానమంత్రికి, కేంద్ర కార్మిక శాఖ మంత్రికి ఈ-మెయిల్ ద్వారా వినతి పత్రం అందజేయడం జరిగింది. అలాగే జిల్లా కలెక్టర్లు, ఆర్డీవో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు పరిష్కరించని యెడల పెద్ద ఎత్తున నిరసనలు, ధర్నాలు చేపడతామని రాష్ట్ర నూతన బీడి కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ శివంది సత్యం తెలిపారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**

**నర్సాపూర్, ఆగస్టు 14 .ప్రభాతవార్త:** స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని నేడు ఈనెల 15న సోమవారం నర్సాపూర్‌లోని సాయికృష్ణా గార్డెన్‌లో నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ఈ సంవత్సరం కూడ నర్సాపూర్‌లోని సాయికృష్ణా గార్డెన్‌లో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ఈ రక్తదాన శిభిరానికి స్వర్గీయ లక్ష్మారెడ్డి అభిమానులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరిలి వచ్చిఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆమె కోరారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**జహీరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య భారత 75వ వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జహీరాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ సమావేశ మందిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జహీరాబాద్ సంగీత అకాడమి విద్యార్థినిలు ప్రదర్శించిన భరతనాట్యం కార్యక్రమాలు చూపరులకు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావ్, డిసిఎంస్ చైర్మన్ ఎం శివకుమార్, జెడ్పీసీఈఓ ఎల్లయ్య, ఆర్డీఓ రమేష్ బాబు, డీఎస్పీ రఘు, మున్సిపల్ కమీషనర్ సుభాష్ రావు, ఎంపీడీఓ సుమతి, తాహసిల్దార్ నాగేశ్వరావు, ఎంఈఓ బస్వరాజ్, విద్యార్థిని, విద్యార్థులు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### యువ స్వతంత్ర దర్శకులను ప్రోత్సహించడమే లక్ష్యం

నాగారం ఆగస్టు14,ప్రభాతవార్త : వివిధ భాషలు,జానర్లలో స్వతంత్ర దర్శకుల కోసం ఎబిసి టాకీస్ నిర్వహించే జాతీయ స్థాయి పోటీ ద బిగ్ షార్ట్ ఛాలెంజ్ ఇప్పుడు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లోని దర్శకుల కోసం తెలుగులో మూడో ఎడిషన్‌ను ప్రారంభించింది.యువ స్వతంత్ర దర్శకులు ముందుకొచ్చి,తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేలా వారిని ప్రోత్సహించడానికే ఎబిసి టాకీస్ ఈ పోటీలు నిర్వహిస్తోంది.ప్రేక్షకులే పోటిదారుల భవిష్యత్తును నిర్ణయించే రీతిలో ఈ పోటీని రూపొందించారు.ఎబిసి టాకీస్ సీఈఓ శాలిభద్ర షా మాట్లాడుతూ... ఆగస్టు 31వ తేదిలోగా మీరు రూపొందించిన షార్ట్ ఫీలిమ్స్ తెలుగులో అప్‌లోడ్ చేసి,ఈ ఛాలెంజ్‌లో పాల్గొనాలని దర్శకులను ఆహ్వానిస్తున్నారు. ఎక్కువమంది చూసిన చిత్రం అత్యధిక వసూల్లు సాధించిన చిత్రలు 50వేల బహుమతిని గెలుచుకుంటుందని ముఖ్యమైన వివరాలు,సమయం మార్గదర్శకాల కోసం ఆసక్తిగల వారు వైబ్ సైట్ సందర్శించవచ్చు అన్నారు.



పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

## మల్లన్న దర్శనానికి తరలివచ్చిన భక్తులు

**కొమురవెల్లి, అగస్టు 14, ప్రభాతవార్త:** కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి అలయానికి శ్రావణమాసం మూడో అదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. అదివారం సెలవు కావడంతో భక్తులు తమ పిల్లాపాపలతో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామి వారికి అభిషేకం నిత్య కళ్యాణోత్సవం పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకొని మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్దలతో బోనం సమర్పించారు. కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అలయంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 14,ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల గ్రామానికి చెందిన గద్దం చంద్రయ్య శనివారం గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి ఆదివారం అంత్యక్రియలకు హాజరై రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూత

**గజ్వేల్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు గణేష్‌నగర్‌లో ముగ్గురు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్న రజియాబేగం కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ సభ్యులు ఆదివారం రూ.3,500 విలువైన నిత్యావసరసరుకులు, రూ.7వేల నగదును అందించారు. రజియాబేగం భర్త అజీమ్ రెండు సంవత్సరాల క్రితం గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబం రోడ్డున పడిందని, ఎవరైనా దాతలు ఉంటే ఆదుకోవాలని చెలిమి ఫౌండేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రం తులసీదాస్, ఉపాధ్యక్షుడు కొండాపురం యాదగిరి, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు పిట్ల ఆంజనేయులు, తంగలపల్లి భగవంత్, గుంటుకు శ్రీనివాస్, నాగపురి రమేష్, పెద్దూరి శ్రీనివాస్, టెంట్ నర్సింలు, గంగిశెట్టి నర్సింలు, ఇబ్రహీం, జూపల్లి బాల్‌కుమార్, జక్కుల శ్రీనివాస్, నందాల కృష్ణ, యాట ఆంజనేయులు, మంగళపల్లి సత్యనారాయణ, ఎక్కల్‌దేవ్ కనకరాజు, జాల మల్లేశం, కౌన్సిలర్ శ్రీనివాస్, గడియారం స్వామి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఆటలతో మానసికోల్లాసం : సర్పంచ్, ఎంపిటిసి



క్రీడా పోటీలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

**నిజాంపేట, ఆగస్టు 14, ప్రభాతవార్త:** క్రీడలు మానసికోల్లాసంతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని సర్పంచ్ గేరుగంటి అనూష, ఎంపీటీసీ లహరిరెడ్డి అన్నారు. ఆదివారం వజ్రోత్సవల్లో భాగంగా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే మండలస్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు గ్రామీణ స్థాయి నుంచి మండల స్థాయిలో విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు దోహదపడుతాయన్నారు. ఎందరో మహనీయులు త్యాగఫలం ఈ 75వ సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవాలు అని వారు చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధ్యాయులు, పీఈటీలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, ఆగస్టు 14, ప్రభాతవార్త:**

రామచంద్రాపురం డివిజన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన ఐదుగుళ్ల పోచమ్మతల్లి బోనాల ఉత్సవాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డితో కలిసి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు దుర్గమ్మతల్లి ఆషాడమాసం బోనాల ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధుఆదర్శ్‌రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నరసింహా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలి

**మర్కుక్, ఆగస్టు 14 (ప్రభాతవార్త):** వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్యముదిరాజ్ సొంత ఖర్చుతో మండల స్థాయి క్రికెట్ టోర్నీ ఏర్పాటుచేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నాగరాజు, నర్సింలు, తెరాస యూత్ మండల అధ్యక్షుడు కర్ణాకర్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశ్, తెరాస యూత్ ఉపాధ్యక్షుడు కైలాసం, తెరాస యూత్ అధ్యక్షుడు మురళి, అజయ్, ప్రకాష్, శ్రీకాంత్, స్వామి, రవి, గణేష్, శేఖర్, కుమార్, ప్రభాకర్, లక్ష్మణ్ క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి లక్ష్మణ్‌ను కలిసిన ఎంపిపి సుదర్శన్‌రెడ్డి



రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఆగష్టు 14, ప్రభాతవార్త:**

రాజ్యసభసభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను ఆదివారం ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఘట్‌కేసర్‌కు చెందిన లక్ష్మణ్ ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ఎన్నికకాగా ఎంపిపి హైదాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలానికి చెందిన వ్యక్తి రాజ్యసభసభ్యులుగా ఎన్నిక కావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, నాయకులు కొమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, బసవ రాజుగౌడ్, గ్యార రవి, కట్ట హరినాథ్‌రెడ్డిలు ఉన్నారు.

## విఆర్ఏ సమస్యలను పరిష్కరించాలి

**-విఆర్ఏ జేఏసీ కోచైర్మన్ గోపాల్**

**కొడంగల్,ఆగస్టు 14,ప్రభాతవార్త:**

విఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విఆర్ఏ జేఏసీ కోచైర్మన్ గోపాల్ డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరవధిక ధీక్షాశిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో తాత్సారం చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు చేయాలని,అర్హతలను బట్టి ప్రమోషన్లు,55ఏళ్ల పైబడిన విఆర్ఏ వారసులకు ఉద్యోగం కల్పించాలని,పేస్కేల్ అనుసరిస్తూ జీతభత్యాలను చెల్లించాలని కోరారు. కౌన్సిలర్ శంకర్‌నాయక్ నిరవధిక దీక్షకు మద్దతు తెలుపుతూ శిబిరంలో కూర్చొంటూ భోజన సరుకులను అందించారు.ఈ సంధర్భంగా శంకర్‌నాయక్‌ను విఆర్ఏలు శాలువాలు,పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో విఆర్ఏ జేఏసీ సంఘం నాయకులు బాబు,ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

**శామీర్‌పేట, ఆగస్టు 14, ప్రభాతవార్త**

తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహా క్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి 351వ ఆరాధనోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరా ధనోత్సవాలు గత నాలుగు రోజుల పాటు జరిగాయి. ఆలయ వ్యవస్థాపకులు ఎస్‌వి ఎల్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవ పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు శామీర్‌పేట మండల మాజీ ఎంపిపి బి. చంద్రశేఖర్‌యాదవ్,పలువురు వేదపండి తులు,భక్తులు పాల్గొని దర్శించుకున్నారు.

## 16న సామూహిక జాతీయ గీతాలాపన

**-జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలి..కలెక్టర్ హరీశ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14, ప్రభాతవార్త**

ఈ నెల 16వ తేదీన సామూహిక జాతీయ గీతాలాపాన ప్రతి చోట నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ సూచించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని 16న ఉదయం 11.30గంటలకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని తప్పకుండ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందున ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశన సూచించారు. పాఠశాలల్లో, ప్రధాన కూడళ్ల వద్ద, పలు ప్రదేశాల్లో సైరన్ మోగేలా ఏర్పాట్లు చేయాలని అందులో జాతీయ గీతాలపన రాగానే ఎక్కడి వారు అక్కడ నిలబడి సెల్యూట్ చేస్తూ ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ గీతాలాపన ఆలపించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో, వార్డులలో, పట్టణాల్లో వార్డులలో నిర్వహించాలని కలెక్టర్ హరీశ్ సూచించారు.

## సమానత్వం చాటిన మహనీయుడు అంబేద్కర్



ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న పద్మారెడ్డి, అరుణ్‌కుమార్ తదితరులు

**ఘట్‌కేసర్, ఆగష్టు 14, ప్రభాతవార్త:**

సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని మైసమ్మగుట్ట ఆలయ డైరక్టర్-ఆర్‌బిఎస్ సమన్వయకర్త కందకట్ల పద్మారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 70వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బిఎస్ సమన్వయకర్త పద్మారెడ్డి విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆగష్టు 10న పూలన్‌దేవి 59వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, నాయకులు నర్సింహ్మా, నర్సింగ్‌రావు, సత్తయ్య, గణేశ్‌గౌడ్, నవీన్‌కుమార్, నిఖిల్, భరత్‌కుమార్, విష్ణు, సచిన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపాల్టిలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పోచారం మున్సిపాల్టి పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ, అన్నోజిగూడ, నారపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాలు, కాలనీల్లోని గ్రామ దేవతలు అయిన మైసమ్మ, ఎర్ర పోచమ్మ, నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ, పెద్దమ్మ, ఈదమ్మ, మహంకాళమ్మ తదితర అమ్మవార్లకు భక్తులు నైవేద్యం వండి బోనం ఊరేగింపుతో వచ్చి అమ్మవార్లకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కోళ్లు, మేకలు అమ్మవారికి బలిఇచ్చి వేడుకలు జరుపుకున్నారు. తొట్టెల ఊరేగింపు, ఫలహార బండ్ల ఊరేగింపుతో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాజీవ్ గృహకల్ప కాలనీలో జరిగిన బోనాల వేడుకలకు కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి హాజరై అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.



.పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని మహంకాళమ్మ అమ్మవారి దేవాలయం వద్ద పూజలు చేసిన కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి తదితరులు.



.రాజీవ్ గృహకల్ప కాలనీలో భక్తులు బోనం ఎత్తుకుని ఊరేగింపుగా దేవాలయానికి వెళ్తున్న దృశ్యం.

## మహనీయుల త్యాగాలు స్పూర్తిదాయకం కావాలి

-తిరంగా యాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి



బిజెపి ఆధ్వర్యంలో జరిగిన తిరంగా యాత్ర

**కందుకూరు, అగస్టు 14, ప్రభాతవార్త:**
అజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాల ద్వారా మహనీయులను స్మరించుకోవడమే కాకుండా ప్రజలలో దేశ భక్తిని పెంచాలని బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి పేర్కోన్నారు. 75 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహలను శుద్ది చేసి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం మహనీయులు ఎందరో త్యాగం చేశారన్నారు. వారి త్యాగాల ఫలితమే నేడు ప్రజలు స్వేచ్చా జీవులుగా ఉన్నారని మహనీయుల త్యాగాలను స్మరిస్తు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజలలో దేశ భక్తి పెరగాలని దేశం మనకు ఏమి ఇచ్చింది అనేదానికన్నా దేశానికి మనం ఏమి ఇచ్చామని ఆలోచన చేయాలన్నారు. మహనీయుల త్యాగాలను స్పూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి తమవంతు సేవలు అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో నియకుతు బి మాదవరెడ్డి, ఇ దేవేందర్‌రెడ్డి, ఎంపిటిసి మల్లేష్, సర్పంచ్ మల్లారెడ్డి, బి జ్యోతి, భూమిరెడ్డి, జంగారెడ్డి, అంజిరెడ్డి, సురేందర్, శ్రీనివాస్, వరుణ్, అనిల్, శ్రీశైలం, అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ జెండాల పంపిణీ



జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమ దృశ్యం

**యాచారం, ఆగస్టు 14 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేయాలని కోరుతూ ఆదివారం గ్రామస్తులకు జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు రామనాధం, బూత్ అధ్యక్షులు భద్రమోని సురేష్, ఎడ్ల శ్రీకాంత్, పెరుమాళ్ల విక్రమ్, జాపాల శ్రీనివాస్, సైతాన్ శేఖర్, వార్డు సభ్యులు కొండాపురం నాగరాజు, దయాకర్, నాయకులు సామ శ్రీకాంత్, జాపాల శ్రీనాధ్, గజ్జ మధుకర్, నవీన్, సాయి, గణేష్, మహేష్, మురళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు

**తలకొండపల్లి ఆగస్టు14,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన మాదు లక్ష్మారెడ్డి కుమారుడు శ్రీకాంత్..రిషిత రిసెప్షన్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో జట్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి,నాయకులు వెంకట్ రెడ్డి,సురేందర్ రెడ్డి,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాన జాతీయ జెండా ఎగరవేయాలి

బిఎస్పి చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు రాజమహేంద్ర వర్మ,

**మొయినాబాద్ అగస్టు 14, ప్రభాతవార్త :** భారత 75వ సాతంత్ర దినోత్సవ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గంలోని బిఎస్పి మండల, గ్రామ కార్యాలయం ముందు ప్రతి ఊరురా త్రివర్ణ పతాకం ఎగరవేయాలని చేవెళ్ల నియోజకవర్గం బిఎస్పి అద్యక్షులు రాజమహేంద్ర వర్మ అన్నారు, బిఎస్పి రాష్ట్ర అద్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచన మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు, స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా స్వాతంత్ర సమరయోదులను గుర్తుచేసుకుంటు జాతీయ త్రివర్ణ పతాకం ఎగరవేసి జాతీయ గీతాలాపన చేయాలని, తరువాత స్వాతంత్ర సమరయోధులను గుర్తుచేసుకుంటు వారి గురించి చరిత్రను స్వాతంత్ర పోరాట పటిమను ప్రతి ఒక్కరి మదిలో చిరస్థాయిగా నిలిచేలాగా వారి కోసం ఉపన్యాసాలు ఇవ్వాల్సిందిగా కోరారు. బిఎస్పి పార్టీ కార్యాలయాల ముందు నిర్వహించాలని జిల్లా, మండల, గ్రామ కమిటీలు ఈ కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు, అందరు ఏకమై చేసుకునే ఒకే ఒక్క పండుగ స్వాతంత్ర దినోత్సవమన్నారు, ప్రతి కార్యకర్త తమతమ ఇళ్ల పై త్రివర్ణ పతాకం, పార్టీ జెండను ఉంచాలని జాయతీయ జెండా తప్పని సరి ఎత్తులో ఉండాలి, పార్టీ జెండా క్రింద ఉండాలని సూచించారు.

## లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమస్యలపై పోరాడుదాం

-నేతలకు హామీ ఇచ్చిన షర్మిలమ్మ



షర్మిలమ్మతో మాట్లాడుతున్న ఎం.డి.ఇబ్రహీం.

**షాద్‌నగర్, ఆగస్టు 14, (ప్రభాతవార్త) :**
ప్రజా సమస్యలను తెలుసుకుంటూ పోరాటం కొనసాగిస్తున్న వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ పాదయాత్ర నారాయణపేట మండలంలో 122వ రోజు కొనసాగతుంది. షాద్‌నగర్ నునంచి తరలి వెళ్లి నాయకులు ఆదివారం రెండో రోజు సహితం షర్మిలమ్మ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎండీ ఇబ్రహీంను షాద్‌నగర్‌కు సంబంధించిన లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు, తదితర సమస్యలను ఆడిగి తెలుసుకున్నారు. షాదనగర్‌కు సంబంధించిన సమస్యలపై వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో త్వరలోనే పోరాట ఉద్యమాలు చేపడుదామని షాద్‌నగర్ నేతలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎండీ ఇబ్రహీం మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే నేటి వరకు షాద్‌నగర్‌కు సబంధించిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనలు ప్రారంభ కాలేదని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్ టీపీ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులపై పోరాడుతామని ఆయన హెచ్చరించారు. పాదయాత్రకు తరలి వెళ్లిన వారిలో వైఎస్సార్ టీపీ నాయకులు ఫరూఖ్‌నగర్ నరసింహులు, ఈదులపల్లి నర్సిములు, గోపి నాయక్, అబ్దుల్ ఇసాక్, చిట్యాల యాదయ్య, శర్వా, పెంటయ్య, బాలయ్య, ఎం.మహేందర్, జి.లిట్టు, కొత్తరాజు, యాదయ్య, శ్రీను, టి.యాదయ్య తదితర కార్యకర్తలు ఉన్నారు.

## వజ్రోత్సవ వేడుకలకు కార్యాలయాలు ముస్తాబు

-స్వాతంత్ర దినోత్సవానికి సర్వం సిద్ధం

**ఘట్‌కేసర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:**
సోమవారం జరిగే 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం అయ్యింది. ప్రభుత్వ, గ్రామ పంచాయతీ కార్యాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాలను ఎగుర వేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన ఏర్పాట్లు చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్, గ్రామపంచాయతీలో వజ్రోత్సవ వేడుకల సందర్భంగా పలు చోట్ల జాతీయ జెండాలను ఎగుర వేశారు. ప్రజలు ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ ఇళ్లపైన త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు.

## ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించాలి

-జెండా ఎగురవేతలో ఫ్లాగ్ కోడ్ తప్పనిసరిగా పాటించాలి

-టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి



నందిగామలో జాతీయ జెండాలను ప్రదర్శిస్తున్న సర్పంచ్‌లు,నాయకులు

**నందిగామ ఆగస్టు14,ప్రభాతవార్త :**
స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ తప్పని సరిగా జాతీయ పతాక నియామవళిని పాటిస్తూ ఇళ్లపై మువ్వన్నెల జెండాలు ఎగురవేయాలని నందిగామ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి సూచించారు. ఆదివారం నందిగామ మండల కేంద్రంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ,నంది గామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి జాతీయ పతాకం విశిష్టతను గుర్తు చేస్తూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్వాతంత్ర ఫలాలు అందరికి అందాలన్నదే సీఎం కెసిఆర్ అభిమతమన్నారు.ఇండియన్‌గా గర్విస్తూ హిందువుగా జీవించడం అదృష్టంగా భావించాలన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ స్వరాజ్య స్ఫూర్తిని, దేశభక్తిని నేటి తరాలకు చాటి చెప్పేలా సాగుతున్న వెడుకలను ప్రతి ఒక్కరూ విజయవతం చేయాలని కోరారు.వజ్రోత్సవ వెడుకల్లో జాతీయ పతాకాలను ఉపయోగించిన అనంతరం ఎక్కడ పడితే అక్కడ పార వేయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ పతాక నియామవళిని తప్పని సరిగా పాటించాలని పిలుపునిచ్చారు.స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా నందిగామ మండలంలోని అన్ని గ్రామపంచాయతీ ప్రజలకు,అధికారులకు,ప్రజాప్రతినిధులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్,నర్సప్పగూడ సర్పంచ్ గోవింద్ అశోక్,బండోని గూడ సర్పంచ్ జెట్ట కుమార్,చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,వార్డు సభ్యులు ఈశ్వర్,శ్రీనివాస్ రెడ్డి,నాయకులు నేరేళ్ల బాల్ రెడ్డి,జాంగారి రాములు,తదితరులు ఉన్నారు.

## పేద పిల్లల చదువులకు సహాయ సహకారాలు అందిస్తాం

-దామరిగిద్దలోని పెద్దపోలం వాగుపై బ్రిడ్జికి రూ.5 లక్షలు మంజూరు

-చేవెళ్ల మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి

**చేవెళ్ల, ఆగస్టు 14, ప్రభాతవార్త**
పేద పిల్లల చదువులకు సహాయ సహకారాలు అందిస్తామని చేవెళ్ల మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి అన్నారు.చేవెళ్ళ ప్రభుత్వ పాఠశాలలో చదివిన 1981-82 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం చేవెళ్ల మండలం దామరిగిద్ద, రామన్నగూడ, సింగప్పగూడ, న్యాలట, సింగప్పగూడ ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫాంలను అందజేశారు. ఈ సదర్భంగా చేవెళ్ల మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి మాట్లాడుతూ చదువుకుంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాలుగా సహయ సహకారాలు అందిస్తామన్నారు. ఆయా గ్రామాలల్లో చదువుతున్న విద్యార్థులకు పంద్రాగస్టును పురస్కంచుకుని లక్షా 20 వేల రూపాయలతో యూనిఫాంలను అందజేశామన్నారు. పేద విద్యార్థులకు నిరంతరం ఆర్థిక సహాయం అందించేందుకు నిరంతరం ముందుకుంటామన్నారు. విద్యను నెర్చుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. దామరిగిద్ద గ్రామంలోని పెద్దపోలం వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేశామన్నారు. పెద్దపోలం వాగుపై బ్రిడ్జి పూర్తయితే బస్తేపూర్, చన్‌వల్లి, పామెన గ్రామాలకు రవాణ సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. ఇటివల కురిసిని వర్షాలకు వాగు పూర్తిగా దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నందున మండల పరిషత్ నిధులు మంజూరు చేశామన్నారు.సర్పంచులు వెంకటేశంగూప్తా, లావణ్యశంకరయ్య, లక్ష్మీ సత్యనారాయణ,రహిమాబేగం, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు మల్గారి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, ఆలీ, నర్సింలు, సత్యనాయరణ,1981-82 బ్యాచ్ విద్యార్థులు అర్.శ్రీసివాస్‌గుప్తా, రామక్రిష్ణా, ఇందిర, వెంకటయ్య, మందమోళ్ల ప్రభు తదితరులు పాల్గొన్నారు.



రామన్నగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంను అందజేస్తున్న చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి

## ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షురాలిగా ఎల్లుబాయిబాబు



శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు మేడ్చల్ జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షురాలుగా నియమితులు కావటంతో మంత్రి మల్లారెడ్డి సన్మానించి అభినందించిన దృశ్యం,పాల్గొన్న పలువురు ఎంపిపిలు

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 14, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షురాలుగా శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి నియమించారు. ఆదివారం ఉదయం మంత్రి మల్లారెడ్డి నివాసంలో మేడ్చల్ జిల్లాకు చెందిన వివిధ మండలాల ఎంపిపిల్ల మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్, కీసర మండల ఎంపిపి ఇందిరాలక్ష్మినారాయణగౌడ్, మేడ్చల్ మండల ఎంపిపి రజితరాజమల్లారెడ్డిలు పాల్గొని ఆమె నియామకానికి మద్దతు పలకటంతో జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షురాలుగా డి.ఎల్లుబాయిబాబు నియమితుల య్యారు. ఈ సందర్భంగ జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షురాలుగా నియమితులు అయిన డి.ఎల్లుబాయి బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించినందుకు మంత్రికి దన్యవాదాలు తెలిపారు. అదే విధంగ సహకరించిన ఎంపిపిలకు దన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని అన్నారు. అదే విధంగ మేడ్చల్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డికి, పార్లమెంట్ పార్టీ ఇన్‌చార్జి రాజశేఖరెడ్డికి, పాల్గొన్న జడ్పీవైస్‌చైర్మన్ వెంకటేశకు, నాయకులు మద్దుల శ్రీనివాస్‌రెడ్డికి, భాస్కర్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు వి.సుదర్శన్‌లకు ఆమె దన్యవాదాలు తెలియజేశారు. ..అయితే మేడ్చల్ జిల్లాలోని ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు, ఘట్‌కేసర్ ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించటంతో ముందస్తుగానే రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి స్పందించి జిల్లాకు చెందిన నలుగురు ఎంపిపిల సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షులుగా శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబును మెజార్టీ ఎంపిపిల అంగీకారం మేరకు నియమించారు. మంత్రి మల్లారెడ్డికి టిఆర్ఎస్ పార్టీకి కీలకంగ ఉన్న ఘట్‌కేసర్ ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయటం, బిజెపిలో చేరుతున్న ప్రకటించటం టిఆర్ఎస్ శ్రేణులను అందరిని కూడ షాక్‌కు గురిచేసింది. స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వటం లేదని, ప్రజాప్రతినిధులు సమస్యలు గుర్తించటం లేదని, నిధులు లేక ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోతున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినా స్పందన లేదన్న ఆందోళనతో ఆయన టిఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతుంది. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి నివాసానికి మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర నాయకులు పి.మోహన్‌రెడ్డి, జిల్లా బిజపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డిలు విచ్చేయటం ఆయనతో చర్చించటం బిజెపిలో చేరటానికి నిర్ణయించటంతో ఆయనతో పాటు మరో సర్పంచు టిఆర్ఎస్ పార్టీకి కూడ రాజీనామా చేయటం కూడ చర్చనీయాంశంగ మారింది. దీంతో రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నట్లు చెప్పవచ్చు. ఇక జిల్లాలో రాజకీయ వేడి ఆరంభమైనట్లు కూడ ప్రస్తుత పరిస్థితిని బట్టి స్పష్టం అవుతుంది.

### -అభినందించిన మంత్రి మల్లారెడ్డి

### ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి టిఆర్ఎస్‌కు రాజీనామాతో మారిన పరిణామాలు

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**నాగారం ఆగస్టు14,ప్రభాతవార్త :**
నాగారం మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు కేటాయించినందుకు పాలకవర్గం హర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులకు మంత్రి మల్లారెడ్డి సహకారంతో నాలా అభివృద్ధి పనులకు 990 లక్షల రూపాయలు ,రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులకు 160కోట్ల రూపాయలను కేటాయించినందుకు ఆదివారం రాంపల్లి చౌరస్తాలో కెసిఆర్,కెటిఆర్ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్,వైస్ చైర్మన్,పట్టణ పార్టీ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్,మంచ శ్రీనివాస్ గౌడ్, వివిధ వార్డు కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు ,తెరాస పార్టీ కార్యవర్గ సభ్యులు, ఉద్యమకారులు,నాయకులు,కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థుల అవగాహన

**మేడ్చల్, ఆగస్టు 14, ప్రభాతవార్త :**
ఆజాది కా అమృత్ మహోత్సవాల సందర్భంగా సీఎంఆర్ఐటీ స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు వాహనదారులకు అవగాహన కల్పించారు. మేడ్చల్‌లోని వివేకానంద కూడలి, మేడ్చల్ పారిశ్రామిక వాడ, మేడ్చల్ చెక్‌పోస్టుతో పాటుకండ్లకోయ జంక్షన్ వద్ద వాహనదారులకు జెండాలతో పాటు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు హెల్మెట్ ప్రాధాన్యతతో పాటు ట్రాఫిక్ రూల్స్, సీట్‌బెల్ట్, త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడుపడం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. వినూత్న రీతిలో నీవు నీ పిల్లలు సంతోషంగా ఉండాలంటే అతివేగానికి విడాకులుఇవ్వాల్సిందేనని, యువతా మేలుకో వేగం మానుకో పాణం నిలుపుకో, తలకు రక్షణకు బాద్యత నీదే అనే విభిన్న నినాదాలతో ప్లే కార్డులో ప్రదర్శించారు. స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు చేసిన కార్యక్రమంతో ట్రాఫిక్ పోలీసులు, సీఎంఆర్ ఐటీ యాజమాన్యానికి, డైరెక్టర్ జంగారెడ్డికి విద్యార్థులకు దన్యావాదాలు తెలియజేశారు.



మేడ్చల్‌లో ప్లే కార్డులతో సీఎంఆర్ఐటీ స్కౌట్ అండ్ గైడ్స్

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : ఎమ్మెల్యే



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,ఆగస్టు 14,ప్రభాతవార్త:**
అనారోగ్య సమస్యలతో బాదపడే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో తోడ్పాటునందిస్తుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.కొడంగల్ మండలానికి చెందిన 13మంది బాదితులకు 6,10,000 (ఆరులక్షల పదివేల రూపాయలు), బొంరాస్‌పేట్ మండలానికి చెందిన 18మంది బాదితులకు 9,38,500(తొమ్మిదిలక్షల ముప్పై ఎనిమిదివేల ఐదువందల రూపాయలు),దౌల్తాబాద్ మండలానికి చెందిన 9మంది బాదిత కుటుంబసభ్యులకు 4,36,500(నాలుగులక్షల ముప్పైఆరువేల ఐదువందల రూపాయలు) విలువగల చెక్కులను అందజేశారు.అనారోగ్యంతో బాదపడేవారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా మెరుగైన చికిత్స నిర్వహించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో చేయూత నందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ ఉషారాణి,పీఏసీఎస్ చైర్మన్ కటుకం శివకుమార్‌గుప్త,టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దామోదర్‌రెడ్డి,పర్సా పూర్ సర్పంచ్ సయ్యద్‌అంజాద్,మాజి సర్పంచ్ రమేష్‌బాబు,నాయకులు శివకుమార్,పకిరప్ప,సాయిలు,దౌల్తాబాద్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ



జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న యువకులు

**కొందుర్గు, ఆగస్టు 14, (ప్రభాతవార్త) :**
దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జరుగుతున్న వజ్రోత్సవాలలో భాగంగా ఉమ్మడి మండలాల్లో జాతీయ జెండాను ఇంటింటికి పంపిణీ చేశారు. గత రెండు రోజులుగా ఉమ్మడి మండలాల్లో అన్ని గ్రామాలు, తండాలల్లో, ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన మహిళ సంఘాల సభ్యులు, విద్యార్థులు ఇంటింటికి వెళ్లి జాతీయ జెండాను అందించి వజ్రోత్సవాల ఆవశ్యకతను వివరించి జెండాను ప్రతి ఇంటిపై ఎగరవేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వజ్రోత్సవాల సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో పచ్చని తోరణాలు కట్టి ముస్తాబు చేశారు.

## తాడిపర్తిలో విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



విద్యార్థులకు టైలు, బెల్టులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**యాచారం, ఆగస్టు 14 ప్రభాతవార్త**
మండల పరిధిలోని తాడపర్తి ప్రాధమిక పాఠశాలలో జైభీమ్ ట్రస్టు చైర్మన్ వల్లోజు శిరీష 150 మంది విద్యార్థులకు టై. బెల్టులను గ్రామ సర్పంచ్ దూస రమేష్, నియోజకవర్గ బిఎస్పీ ఉపాధ్యక్షుడు దార యాదయ్య, జై భీమ్ ట్రస్టు సభ్యులు రాఘవేందర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే సమాజంలో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందే విద్య ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా, నాణ్యంగా ఉంటుందని అందుకు కావాల్సిన మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వాలతో పాటు దాతలు కూడా ముందుకు వచ్చి పిల్లలకు చేయూతనిస్తే భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉంటూ, వాళ్ల ఆశయాలు సాధించడానికి మన వంతు సహాయం అందించాలన్నారు. జై భీమ్ ట్రస్టు విద్యకు, ఆధునిక టెక్నాలజి అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌కు పేద విద్యార్థులకు సహాయం అందిస్తామని తెలిపారు.

## ప్రజా సేవలో నమ్మకం పెంచుకోవాలి : జడ్పిటిసి

**కందుకూరు, అగస్టు 14, ప్రభాతవార్త:** గ్రామీన ప్రాంతాలలో వైద్యసేవలను అందించడానికి ముందుకు రావడం అభినందనీయమని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని ఆసుపత్రి సేవలను విస్తరించుకోవాలని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కోన్నారు. ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రియాంక సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రిని ప్రారంభించి మాట్లాడారు... అన్ని వృత్తులలో వైద్యవృత్తి ఉన్నతమైనదని వైద్యుడిని నారాయనుడితో పోలుస్తారని అంత పవిత్రమైన వృత్తి దర్మాన్ని నెరవేర్చుతు ప్రజల నమ్మకాన్ని చూరగొనాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలలో అరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని దానికోసం గ్రామాలకు వెళ్లాలని సేవాల కార్యక్రమాలను నిర్వహించి అవగాహన పెరిగేలా చూడాలని సూచించారు. హైద్రబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపైన దినదిబాభివృద్ధి చెందుతున్న కందుకూరు మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటి చైర్మన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు యస్ రాజశేఖకర్‌రెడ్డి, కొత్తగూడ సర్పంచ్ సాదమల్లారెడ్డి, ఎంపిటిసి బి జ్యోతి, బిజెపి జిల్లా అధ్యక్షులు బి నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర నాయకులు ఇ దేవేందర్‌రెడ్డి, బి మాదవరెడ్డి, పి అనంద్, తాళ్ళ కార్తీక్, దీక్షిత్‌రెడ్డి, సామయ్య, వెంకటేష్‌గౌడ్, అశోక్‌గౌడ్, తోపాటు అయా గ్రామాల ప్రజా ప్రతినిదులు, ప్రజలు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ప్రారంభోత్సవ సన్నాహక సమావేశం



పోచమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ సన్నాహక సమావేశ దృశ్యం

**యాచారం, ఆగస్టు 14 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ సన్నాహక సమావేశం ఆదివారం జై భీమ్ యూత్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆలయ ప్రారంభోత్సవంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎనిమిది కమిటీలను ఏర్పాటు చేశారు. ఆహ్వాన కమిటీ, పరిసరాల పరిశుభ్రత, కుల వృత్తుల వారి భాధ్యత, అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లకు, పూజలు, హోమం, విద్యుత్ దీపాలు, ఆలయానికి రంగులు, విద్యుద్దీపాలు తదితర కమిటీలను ఎన్నుకున్నారు. నేడు పంతులును కలిసి పత్రిక రాయించి పనులను వేగవంతం చేయనున్నారు. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత



**తలకొండపల్లి ఆగస్టు14,ప్రభాతవార్త :**
స్వాతంత్ర వజ్రోత్సవం సందర్భంగా ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 450 విద్యార్థులకు క్రీడా దుస్తులు టీ షర్ట్ ట్రాక్ పాయింట్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుతున్న సందర్భంగా విద్యార్థులను ఉత్తేజపరిచేలా విద్యార్థులు క్రీడా రంగంలో మంచిగా రాణించి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకు తెచ్చుకోవాలని వారికి క్రీడా దుస్తులు అందజేశామన్నారు.అదే విధంగా వెల్దండ మండల కేంద్రంలో ఆమనగల్‌లో ఈనెల 21లోపు 5000మందికి దుస్తులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ లలిత జ్యోతయ్య,తుమ్మలకుంట సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,సింగల్ విండో డైరెక్టర్లు దేవుల నాయక్,కటికల శేఖర్ యాదవ్,భోజ మల్లేష్,రవి కుమార్,వార్డు మెంబర్ దశరథ,విఠల్ కృష్ణ,రవి,లక్ష్మారెడ్డి,జైపాల్ రెడ్డి,మల్లేష్,శ్రీను,పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం

**యాచారం, ఆగస్టు 14 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన నిరుపేద పంది రాములు ఇంటి నిర్మాణం కోసం తన వంతుగా గ్రామ మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్ రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం భాదిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వృద్దులైన నిరుపేదల సంక్షేమం కోసం తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో వారి సంక్షేమానికి మరింత సహకారం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాదిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పంది రాములుకు ఆర్థిక సహాయం అందజేస్తున్న రాజునాయక్

## సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలి



సమావేశంలో పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కొడంగల్ రూరల్, ఆగస్టు, 14 ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పి.నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 16న వికారాబాద్‌లో పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు, బహిరంగ సభలో పాల్గొంటున్న సీఎం కేసీఆర్ సభకు నియోజకవర్గం నుంచి దాదాపు 15 వేల మంది టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, మద్దూర్, కోస్గి, కొడంగల్ మండలాలకు చెందిన టీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీపీలు, పీఏసీఎస్ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సహాయం చేసే గుణం అలవర్చుకోవాలి



స్కూల్ సిబ్బందికి మైక్‌సెట్‌ను అందజేస్తున్న లొంక నర్సిములు

**పెద్దేముల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతిఒక్కరు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని సోషల్ వర్కర్ వెంకట్ అన్నారు. పెద్దేముల్ మండలం గొటపల్లి మాడల్ స్కూల్‌లో ప్రార్థన సమయంలో మైక్ సెట్ లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సోషల్ వర్కర్ వెంకట్ దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి విషయాన్ని హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సిములు, యంపిటిసి లొంక నీలు నర్సిములుకు విషయాన్ని వివరించంగా వారు స్పందించి ఆజాదీ కా అమృత్ మహోత్సవం సందర్భంగా రూ.25 వేల విలువ గల మైక్‌సెట్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ వెంకట్ మాట్లాడుతూ లొంకనీలు నర్సిములును ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాజీ సర్పంచ్ లొంక నర్సిములు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్ళే భాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని గుర్తుచేశారు. మనం చేసే సహాయం అందుకున్న వ్యక్తులు సంతోషిస్తే అంతకన్న ఆనందం జీవితంలో మరేది ఉండదని అన్నారు. సమాజ సేవకు తనవంతు సహాయం చేయడానికి తానెప్పుడు సిద్దమేనని అన్నారు. ఎన్ఎస్‌యుఐ నాయకులు అంకిత్ మాట్లాడుతూ పాఠశాలకు తనవంతుగా రూ.15 వేలు సాయం అందిస్తామని అన్నారు. మండలంలో మంచి ఫలితాలు సాధించి మాడల్ స్కూల్ పేరు మారుమోగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్‌రెడ్డి, న్యాయవాది రవితేజ, శ్రీను డీలర్, చిన్నారెడ్డి, అనంతయ్య, ఉపాధ్యాయులు రవిందర్, పీఈటి ప్రశాంత్‌రెడ్డి, బాలరాజు, సత్తెయ్య, కిరన్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి
### -దేవులపల్లి శ్రీనివాస్



జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న శ్రీనివాస్

**శంషాబాద్ ఆగస్టు14, ప్రభాతవార్త :** హమీదుల్లా నగర్ గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ పతాకాలను ప్రతి ఇంటిపై ఎగరవేయాలని శంషాబాద్ మండలం టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవులపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. భారత స్వతంత్ర రహిత ఉత్సవాల సందర్భంగా ఆదివారం వివిధ గ్రామాల్లో జాతీయ జెండాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతదేశ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచనల మేరకు ప్రతి ఇంటిపై జెండాను ఎగురవేస్తున్నట్లు శ్రీనివాస్ ప్రకటించారు. దేశంపై గౌరవం పెంపొందించుకొని భవిష్యత్ తరాలకు దేశభక్తి కలిగి ఉండేలా చైతన్యవంతులని చేయాలని దేవులపల్లి శ్రీనివాస్ సూచించారు.

## ఘట్‌కేసర్ మాజీ సీఐ శ్రీరాం మృతి

**ఘట్‌కేసర్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో గతంలో పనిచేసిన ఇన్‌స్పెక్టర్ గొన్నెల శ్రీరాం గుండెపోటుతో మృతిచెందడంతో నేతలు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ శ్రీరాం 2012 మార్చి నుంచి 2013 నవంబర్ వరకు ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన శ్రీరాం విద్యుత్‌శాఖ విజిలెన్స్ విభాగంలో కొంతకాలం విధులు నిర్వహించి అనంతరం ఎర్రవెల్లిలోని ముఖ్యమంత్రి ఫాంహౌస్ వద్ద భద్రతా అధికారిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన నారాయణఖేడ్ డిఎస్‌పిగా విధులు నిర్వహిస్తుండగా వెన్నెపూసకు సంబంధించిన అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతిచెందారు. దుండిగల్‌లోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి తీవ్ర సంతాపం వ్యక్త పరిచారు. డిఎస్‌పి శ్రీరాం హఠాన్మారణంతో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు విచారం వ్యక్తం చేస్తూ తమతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయనకు నలుగురు కూతుళ్లు ఉండగా ఇద్దరు అంతర్జాతీయ స్థాయిలో బాక్సింగ్, ఇతర క్రీడల్లో రాణించారు. ఘట్‌కేసర్‌లో పనిచేసిన సమయంలో సీఐగా శ్రీరాం బొక్కొనిగూడకు చెందిన ప్రస్తుత మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి ఇంట్లో అద్దెకు ఉండేవారు. ఘట్‌కేసర్‌లో 20 నెలల పాటు పనిచేసిన ఆయన అసాంఘిక శక్తులకు, రౌడీషీటర్లు, గుండాలతో పాటు బడా రాజకీయనేతలను కూడా వనికించారనే పేరు ఉంది. ఆయన బదిలి కావడానికి నెల ముందుగా పీఎస్‌లో బాలల సహాయ కేంద్రాన్ని రంగారెడ్డి కోర్టు న్యాయమూర్తితో కలిసి ప్రారంభించారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించేవారని ధైర్యంగా విధులు నిర్వహించేవాడని, రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గేవారు కాదని స్థానికులు పేర్కొన్నారు.



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో న్యాయమూర్తితో కలిసి బాలల సహాయ కేంద్రాన్ని ప్రారంభించిన అప్పటి ఇన్‌స్పెక్టర్ శ్రీరాం (ఫైల్‌ఫోటో)

# రిబ్బన్ కట్‌కు కొత్త కలెక్టరేట్ సిద్ధం..

-రేపే సీఎం చేతుల మీదుగా కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం
-ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు, ప్రజా ప్రతినిధులు
-32 శాఖల జిల్లా కార్యాలయాలు సమీకృతంలోనే

**వికారాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** కొత్త కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. తుది మెరుగులు దిద్దుకొని రిబ్బన్ కట్ సైతం సిద్దమైంది. మంగళవారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా కలెక్టరేట్ భవన సముదాయం ప్రారంభం కానుంది. సీఎం రాకను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ మొదలు జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కేసీఆర్ ఏ జిల్లాకు వెళ్ళిన వరాల జల్లులు కురిపిస్తారు. చాలా రోజులు తర్వాత వికారాబాద్‌కు కేసీఆర్ రానుండటంతో వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి కేసీఆర్ ఏ విధంగా వరాలు కురిపిస్తారోనని గంపెడాశతో ఈ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్నారు. నూతన కలెక్టరేట్ భవన సముదాయం ప్రారంభోత్సవానికి కేసీఆర్ వస్తున్నందున జన సమీకరణ కోసం టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్, టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. కలెక్టరేట్ భవన ప్రారంభం ఉన్నందున కలెక్టర్ నిఖిల తో పాటు జిల్లా అధికారులు కలెక్టర్ కార్యాలయ ఆవరణలో సీఎం సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది వర్షాన్ని సైతం లెక్కచేయకుండా శ్రమిస్తున్నారు.

**-రూ.52.2 కోట్లతో సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం..**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక 2016 అక్టోబర్ మాసంలో పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా ఏర్పాటు అయ్యింది. జిల్లా పాలన వ్యవస్థ ఏర్పాటు చేశారు కానీ..భవన సముదాయం లేక అద్దె భవనాల్లోనే జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కొనసాగించారు. 2017 సంవత్సరంలో ఎన్నెపల్లి వద్ద ఉన్న సర్వే నెంబర్ 244, 243, 245 లలో 32.7 ఎకరాల స్థలంలో రూ.52.2 కోట్ల తో సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. దాదాపు 5 సంవత్సరాల పాటు నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులు కొనసాగాయి. రెండతస్తులతో సువిశాల ప్రాంగణంలో కొత్త కలెక్టరేట్ భవన సముదాయాన్ని నిర్మించారు. 1.60 లక్షల చదరపు అడుగుల స్థలంలో భవన సముదాయం నిర్మించగా, మిగతా స్థలంలో పార్కింగ్, హెలిప్యాడ్, మైదానాలను నిర్మించడం జరిగింది. నాణ్యతకు సైతం ఎక్కడ తలొగ్గకుండా సంబంధిత అధికారుల పర్యవేక్షణలో సర్వాంగ సుందరంగా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం నిర్మాణం పూర్తి అయ్యింది.



నూతనంగా నిర్మించిన వికారాబాద్ కలెక్టరేట్ భవన సముదాయం

**32 శాఖల జిల్లా కార్యాలయాలు ఒకే చోటనే..**

నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో 32 శాఖల జిల్లా కార్యాలయాలు నిర్మించబడ్డాయి. వీటితో పాటు ఉన్నతాధికారుల చాంబర్‌లు, కాన్ఫరెన్సు హాల్స్, వెయింటింగ్ గదులు, 4 క్వాటర్స్ నిర్మించారు. కలెక్టర్ క్వార్టర్స్, అడిషనల్ కలెక్టర్, ఇతర జిల్లా స్థాయి అధికారులకు 2 క్వాటర్లు నిర్మించడం జరిగింది. రెండతస్తుల కలెక్టరేట్ భవన సముదాయంలో 32 శాలకు సంబంధించిన అధికారుల కార్యాలయాలు, చాంబర్‌లు నిర్మించినట్లు అధికారులు పేర్కొన్నారు. మిగతా శాఖలకు సొంత భవనాలు ఉండటంతో ప్రస్తుతం 32 శాఖల జిల్లా కార్యాలయాలు ప్రారంభోత్సవం రోజు నుంచి కొత్త కలెక్టరేట్‌లో కొనసాగుతాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, కలెక్టరేట్ ఏఓ సమావేశ మందిరాలు, వివిధ సెక్షన్లు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, పౌరసంబంధాల శాఖ, భూగర్భ వనరుల శాఖ, రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్సు హాల్, డిస్పెన్సరీ అండ్ ఆరోగ్యశ్రీ, డీఐఓ ఆడియో అండ్ సర్వర్ గది, ఏటీఎం, ఎల్‌డీఎం ఈడీ, రికార్డు రూమ్, డైనింగ్ హాల్, రెండు వెయింటింగ్ హాల్స్, వెయింటింగ్ ఏరియా, స్టోర్ రూమ్, ఎ 1 సెక్షన్ రికార్డు రూమ్, ఇతర గదులను సంబంధిత సెక్షన్లను కెటాయించారు. ఫస్ట్ ఫ్లోర్‌లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ, పశు సంవత్సర్ధక శాఖ, విద్యాశాఖ, ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ, ముఖ్య ప్రణాళిక అధికారి, సహాకర మత్స్యశాఖ, ఎస్సీ అభివృద్ధి శాఖ, పౌరసరఫరాల శాఖ, మంత్రి చాంబర్, ఏర్పాటు చేశారు., సెకండ్ ఫ్లోర్‌లో ఆడిట్, వయోజన విద్య, కార్మిక యువజన క్రీడలు, జాతీయ బాల కార్మిక పథకం శాఖలు, జూనియర్ ఉపాధి కల్పన అధికారి, గిరిజన, బీసీ, మైనార్టీ అభివృద్ధి శాఖలు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ, ఇతర శాఖలు, సెక్షన్ల గదులు ఏర్పాటు చేశారు.

**-కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు పోటీ పడుతున్న టీఆర్ఎస్ శ్రేణులు..**

సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం, టీఆర్ఎస్ పార్టీ భవన ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ మంగళవారం రానుండటంతో టీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్‌కు స్వాగతం పలికేందుకు పోటీ పడుతున్నారు. టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జన సమీకరణ, ఇతర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సీఎం కేసీఆర్ రోడ్డు మార్గం గుండా వస్తారని అధికారంగా ప్రకటన రావడంతో..హైదరాబాద్ నుంచి చేవేళ్ల నియోజకవర్గం మీదుగా వికారాబాద్ చేరుకుంటుండటంతో..చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య వర్గీయులు పెద్ద ఎత్తున చేవెళ్ల నియోజకవర్గ పరిధి మొదలు వికారాబాద్ పట్టణంలోని సభా ప్రాంగణం వరకు పెద్ద ఎత్తున కేసీఆర్ కు స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి వర్గీయులు సైతం పోటీ పడి పెద్ద పెద్ద స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వర్గీయులు, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి వర్గీయులు సైతం సీఎం వచ్చే రోడ్డు మార్గంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేందుకు పోటీ పడుతున్నారు. ఏదిఏమైన చాలా రోజుల తర్వాత వికారాబాద్‌కు సీఎం కేసీఆర్ రానుండటంతో ఈ ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు ఇచ్చేలా సీఎం కేసీఆర్‌ను మెప్పించి..ఒప్పించడంలో పోటీ పడాలని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు.

# సిఎం పర్యటన సక్సెస్ చేస్తాం

-ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి వెల్లడి
-ఎమ్మెల్యేలతో కలిసి జన సమీకరణ

**తాండూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ వికారాబాద్ పర్యటనను విజయవంతం చేస్తామని ఎమ్మెల్సీ డాక్టర్ పీ.మహేందర్‌రెడ్డి తెలిపారు. 16న వికారాబాద్‌లో సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ప్రారంభోత్సవం, మెడికల్ కాలేజీకి శంకుస్థాపన, టీఆర్ఎస్ పార్టీ భవనం ప్రారంభించేందుకు విచ్చేస్తున్నారని చెప్పారు. ఆదివారం ఇక్కడ తన ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ సీఎం సభకు జిల్లా నలుమూలల నుంచి లక్ష మందిని తరలిస్తామని వెల్లడించారు. గ్రామ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలే కాకుండా ప్రజలను కూడా తరలిస్తామని చెప్పారు. జిల్లాలో ఉన్న నలుగురు ఎమ్మెల్యేలు సీఎం సభ విజయవంతం చేసేందుకు సమిష్టిగా పనిచేస్తున్నారని తెలిపారు. 2014 నుంచి 2018 వరకు మంత్రి హోదాలో జిల్లా అభివృద్ధికి తాను దండిగా నిధులు తెచ్చానని ఆయ నగుర్తు చేశారు. తాండూరులో రూ.80 కోట్లతో బైపాస్ రోడ్డు, వికారాబాద్ నుంచి తాండూరు వరకు రూ.55 కోట్లతో రోడ్డు విస్తరణ, మార్గమధ్యలో రూ.20 కోట్లతో వంతెనల నిర్మాణం, రూ.19.50 కోట్లతో తాండూరు వద్ద కాగ్నా వంతెన నిర్మించామని వివరించారు. దాదాపు అన్ని మండలాలకు భారీగా నిధులు తెచ్చానని, ఇటీవల ఆ పనులు ఉపయోగంలోకి వచ్చాయని తెలిపారు. ఇండస్ట్రియల్ పార్కు ప్రతిపాదనలు తాను పంపించగా ఇటీవల జీవోలు జారీ చేశారన్నారు. ఇంకా జిల్లాలో మిగిలిపోయిన పనుల కోసం సీఎం దృష్టికి తీసుకువెళతానని ఎమ్మెల్సీ చెప్పారు. వికారాబాద్‌లో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జీ, అనంతగిరి పర్యాటక కేంద్రం, తాండూరుకు మెడికల్ కాలేజీ, బైపాస్ రోడ్డు నష్టపరిహారం తదితర వాటిపై సిఎంకు నివేదిక సమర్పిస్తామని వెల్లడించారు. నూతన కలెక్టరేట్, జడ్పీ భవన నిర్మాణం, కోటపల్లి నూతన మండల ఆఫీసులకు తాము కృషి చేశామని గుర్తు చేశారు. జిల్లా అభివృద్ధికి నిధులు తీసుకురావడం ఎమ్మెల్సీగా తన బాధ్యత అన్నారు. సీఎం పర్యటన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని, సభ విజయవంతం చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని మహేందర్‌రెడ్డి వివరించారు.

# కారు గుర్తుతో ఎన్నికైన సుదర్శన్‌రెడ్డి పదవికి రాజీనామా చేయాలి

-సిఎం కెసిఆర్, మంత్రి మల్లారెడ్డిని విమర్శిస్తే సహించం
-బిజెపి నుంచి ఎంపిటిసిగా గెలిచే దమ్ముందా..?
-పార్టీలో వైఎస్ఆర్ గ్రూపులను పోషించారని ఆరోపణ

**ఘట్‌కేసర్, ఆగష్టు 14, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ నుంచి అవుషాపూర్ ఎంపిటిసిగా గెలిచిన ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరాలని మండల టిఆర్ఎస్ పార్టీ పేర్కొంది. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్‌ఫంక్షన్‌హాలులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగులపల్లి రమేశ్‌తో పాటు పలువురు సర్పంచులు, నాయకులు మాట్లాడారు. ఎంపిపి సుదర్శన్ రెడ్డి నిధులు లేవంటూ నాటకాలు ఆడుతూ కాంగ్రెస్, బిజెపి ఎంపిటిసిలు, నాయకులతో కలిసి ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని వారు ఖండించారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి తప్పుకొని బిజెపిలో చేరుతానని సుదర్శన్‌రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తో కలిసి మీడియాకు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అవుషాపూర్‌లో పార్టీ టిఆర్ఎస్ నుంచి ఎంపిటిసిగా అవకాశం ఇస్తే సుదర్శన్‌రెడ్డి గెలుపొంది ఎంపిపి అయ్యారని పార్టీతో పాటు ఎంపిటిసి పదవికి కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం తెచ్చిన వ్యవసాయ వ్యతిరేక చట్టాలకు నిరసనగా ఢిల్లీలో జరిగిన రైతుల ఆందోళనలో పాల్గొన్న ఎంపిపి ఇప్పుడు బిజెపిలో చేరుతానని ప్రకటించడం హస్యాస్పదంగా ఉందన్నారు. తన స్వార్ధం కోసం మండల పార్టీలో ఒక వర్గాన్ని పెంచి పోషించి పార్టీకి నష్టం చేశారని, మంత్రి ఆయనకు మంచి ప్రాధాన్యత ఇచ్చారని పార్టీకి ద్రోహం చేసేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. తనతో పాటు బిజెపిలో చేరాలని కొంతమంది కార్యకర్తలను ఎంపిపి ప్రలోభ పెడుతున్నారని ప్రజాప్రతినిధులు, నాయకులు ఎవరు కూడా ఆయనతో వెళ్లడానికి సిద్దంగా లేరని స్పష్టం చేశారు. హుజురాబాద్‌లో రాజేందర్ టిఆర్ఎస్‌కు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి బిజెపి నుంచి గెలిచారని మునుగోడులో రాజ్‌గోపాల్‌రెడ్డి కూడా రాజీనామా చేశారని వారిని అనుసరిస్తున్న సుదర్శన్‌రెడ్డి కూడా పదవులు వదిలిపెట్టి అవుషాపూర్‌లో తిరిగి బిజెపి నుంచి ప్రజా క్షేత్రంలో ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా మేలు చేస్తుంటే ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాత్రం నిధులు లేవంటూ విపక్షాలతో కలిసి ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి, రైతుబంధు, రైతుభీమా, మన ఊరు-మన బడిలో కోట్లాది రుపాయల నిధులు గ్రామీణ ప్రాంతాల్లో లబ్దిదారులకు చేరుతున్నాయని పేర్కొన్నారు. నారపల్లి-ఎదులాబాద్‌కు రూ.17 కోట్లు మంజూరు కాగా తానే చేయించినట్లు గొప్పలు చెప్పుకున్నారని, జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి నిధులు కేటాయింపుకు కృషి చేశారని జడ్పీ నిధుల నుంచి గ్రామాల అభివృద్ధికి దాదాపు కోటిన్నర రుపాయల నిధులు ఇచ్చారని, ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు దశలవారిగా విడుదల చేస్తుందని దీంట్లో సర్కారుపై అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈసందర్భంగా సుదర్శన్‌రెడ్డి ఎంపిటిసి పదవికి రాజీనామా చేయాలని పార్టీ ప్రజాప్రతినిదులు, నాయకులు తీర్మాణం ఆమోదించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రమేశ్, సర్పంచులు

**..టిఆర్ఎస్ పార్టీ నుంచి నాయకుల సస్పెన్షన్..**

ప్రభుత్వానికి, టిఆర్ఎస్‌పార్టీకి వ్యతిరేకంగా బిజెపి నేతలతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న పలువురు టిఆర్ఎస్ నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మండలపార్టీ అధ్యక్షులు నాగులపల్లి రమేశ్ ప్రకటించారు. ఎంపిపి సుదర్శ న్‌రెడ్డితో వెళ్లి ఈటల రాజేందర్‌ను కలిసి బిజెపిలో చేరుతామని తెలియజేసిన పలువురు నాయకులను పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల టిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి కొమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, అవుషాపూర్ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేంధర్‌రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు బసవ రాజుగౌడ్, మర్రిపల్లిగూడ ఉపసర్పంచ్ మాయ నరేశ్, ఎదులాబాద్ 2వ వార్డు సభ్యులు బేలె సురేశ్, అంకుషాపూర్ గ్రామ మాజీ అధ్యక్షులు మెదబోయిన రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్‌లను టిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశామని ఆయన పేర్కొన్నారు.

ఈసమావేశంలో సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, కాలేరు సురేశ్, కొంతం వెంకట్‌రెడ్డి, నల్లోళ్ల యాదగిరి, వంగూరి శివశంకర్, చిలుగూరి మంగమ్మసాయిలు, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు దొంకెన బిక్షపతిగౌడ్, మాజీ సర్పంచులు బైరు రాములుగౌడ్, పెద్దోళ్ల రమేశ్, కొమ్మిడి సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసిలు కందుల కుమార్, మేకల నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎలసాని అయిలయ్యాయాదవ్, సహకార సంఘం డైరక్టర్లు చందుపట్ల ధర్మారెడ్డి, గ్యార వెంకటేశ్, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు నాగార్జున్, పార్టీ ఉపాధ్యక్షులు దొంకెన శంకర్ గౌడ్, బద్దం కుమార్, చింతకింది వేణుగోపాల్, పాలడుగు సందీప్‌రెడ్డి, మొగుళ్ల సంతోష్‌గౌడ్, గ్రామఅధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్, అల్లం శంకర్, నాయకులు నిరుడి శ్రీనివాస్, కుమార్, హరిబాబు, మురళీ, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీను, శరత్‌గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న,పోచమ్మ బోనాలు

**షాబాద్ ఆగస్టు14,ప్రభాతవార్త :** షాబాద్ మండలంలోని మల్లారెడ్డి గూడ, సంకేపల్లిగూడ ,గ్రామాల్లో మల్లన్న బోనాలు, ఏట్ల ఎర్రపల్లి గ్రామంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి బోనాల ఊరేగింపు ప్రారంభమైయింది. శివసత్తుల పునాకంతో, బోతురాజుల విన్యాసలతో ,యువకులు కేరింతలతో ఘనంగా బోనాలు, తొట్టేల ఊరేగింపు జరిగింది. గ్రామస్థులంతా మల్లన్న స్వామిని, పోచమ్మ తల్లిని ఊరువాడ చల్లాగా చూడు తల్లి, ప్రజలను సుఖసంతోషలతో ఉండే విధంగా చూడు తల్లి అంటూ కోరుతూ తమ బోనాల నైవేద్యాన్ని మల్లన్న స్వామికి, పోచమ్మ తల్లికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్ అశోక్, ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పీసరి అనితసురేందర్ రెడ్డి, చందిప్ప జంగయ్య, కుమ్మరి దర్శన్, గ్రామస్థులు గోవర్ధన్ రెడ్డి, శేఖర్ గౌడ్, గణేష్ గౌడ్, మాధవరెడ్డి, ప్రభాకర్ గౌడ్, మీసాల వెంకటయ్య, రాఘవరెడ్డి, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





మల్లారెడ్డిగూడలో బోనాలతో ఆలయానికి బయలుదేరిన గ్రామస్థులు

## ప్రారంభోత్సవానికి సిద్ధంగా నూతన ఆలయాలు

- గ్రామస్థులతో కలిసి కరపత్రాలను విడుదల చేసిన ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

**కొత్తూరు, ఆగస్టు 14, (ప్రభాతవార్త) :** కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన ఆలయాలు ఈనెల 21, 22 తేదీల్లో జజడల మైసమ్మ, పోచమ్మ, భవాని మాత, సూర్యచంద్రుల నూతన ఆలయాల ప్రారంభం కానున్నాయని ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. దీంతో పాటు 22న బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆలయాల ప్రారంభానికి సంబంధిన కరపత్రాన్ని కొత్తూరు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి ఆదివారం విడుదల చేశారు. నూతన ఆలయ ప్రారంభోత్సవాల్లో భాగంగా 21,22 తేదీలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈనెల 21న ఉదయం 11 గంటలకు గోమాత ప్రవేశం, యాగశాల ప్రవేశం, వాస్తుపూజ, పుణ్యాహవచనం, గణపతిపూజా, కలశాపూజ, అష్టదిక్పాలకుల పూజ, నవగ్రహాల పూజ, అంకురారోహణ, విగ్రహ సంస్కరణ, అగ్ని ప్రతిష్ట, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ ఉంటాయని వివరించారు. ఈనె 22 సోమవారం ఉదయం గంటలకు అవాహిత దేవతార్న ప్రతిష్టాంగ వాహనములు, శ్రీ సూక్తం, అభిషేకం, అలంకారం, జడల మైసమ్మ, పోచమ్మ, భవాని మాత సూర్యచంద్రుల, బోడ్రాయి ప్రతిష్ట మంత్రపుష్పం పూర్ణాముతి బలి మంగళహారతీ తీర్థప్రసాదాలు ఉంటాయని తెలిపారు. నూతన ఆలయాల ప్రారంభోత్సవంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతంతం చేయాలని మల్లాపూర్ ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



గ్రామస్థులతో కలిసి కరపత్రాలను విడుదల చేసిన ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

## సెక్యులరిజం పేరుతో విచ్చలవిడిగా వ్యవహరించడం తగదు : బుక్క వేణు గోపాల్



**శంషాబాద్ ఆగస్టు14, ప్రభాతవార్త**

సెక్యులరిజం పేరుతో కొంతమంది మరో వర్గం వారిపై దౌర్జన్యాలకు దిగే పద్ధతి మంచిది కాదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం ముఖ్య నాయకులు బుక్క వేణుగోపాల్ సూచించారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని అబ్దుల్ కలాం కాలనీలో ఒక వర్గం ప్రజలను మరో వర్గం వారు బెదిరింపులకు పాల్పడుతూ కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించిన స్థలంలో ప్రార్థనా మందిరాన్ని నిర్మించడం సమంజసం కాదని పేర్కొన్నారు. కమ్యూనిటీ స్థలాన్ని ఆక్రమించి నిర్మించడమే కాకుండా ఆ కాలనీలో మైనార్టీలుగా ఉన్న వారిని బెదిరించడం సమంజసం కాదని సూచించారు. వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయొద్దని బోనాలు నిర్వహించవద్దని హెచ్చరించే స్థాయికి ఎదగడం మంచిది కాదని సూచించారు. ఆ కాలనీలో మైనార్టీలుగా ఉన్న వర్గానికి తాము పూర్తిగా అండగా ఉంటామని వారికి ఎలాంటి ఆపద ఉన్న సాటి సోదరులుగా మేము వారి వెన్నంటే ఉంటామని బుక్క వేణుగోపాల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డా.ప్రేమ్ రాజ్, బిజెపి జిల్లా ఉప అధ్యక్షుడు నందాకిషోర్ గుప్తా, జిల్లా ఓబిసి మోర్చా కార్యదర్శి నానవాళ్ల కుమార్ యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కోనమోల్ల దేవేందర్ ,బిజెవైఎం శంషాబాద్ మండల అధ్యక్షుడు బుక్క ప్రవీణ్ కుమార్, నర్కుడ సర్పంచ్ సునీగంటి సిద్దులు, ఎంపిటిసి గౌతమి అశోక్, బిజెపి రాష్ట్ర అదనపు కార్యదర్శి చెవెళ్ల మహేందర్, మున్సిపాలిటీ బిజెవైఎం అధ్యక్షుడు వంశీ యాదవ్, బిజెపి నాయకులు మెండే కుమార్ యాదవ్, భాస్కర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సెవెళ్ల సాయిరాం, కనకమామిడి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## టేకుల్‌కోడ్‌లో వజ్రోత్సవ ఫ్రీడమ్ బైక్ ర్యాలీ...



టేకుల్‌కోడ్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొడంగల్ రూరల్, ఆగస్టు, 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని టేకుల్‌కోడ్‌లో భారత స్వతంత్ర 75వ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకులు, గ్రామస్థులు ఫ్రీడమ్ బైక్ ర్యాలీ నిర్వహించారు. యువకులు, ప్రజలు త్రీవర్ణ పతకాలను చేత పట్టుకొని పురవీధుల మీదుగా ర్యాలీ చేపట్టారు. ర్యాలీ కొనసాగుతున్న మార్గాలకు ఇరువైపులా ప్రజలు, యువకులు త్రీవర్ణ పతకాలతో అభివాదం చేస్తూ తమ దేశభక్తిని చాటుకున్నారు. వజ్రోత్సవ వేడుకల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

**బొంరాస్‌పేట్, ఆగస్టు14ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ప్రవేట్ ఆసుపత్రులలో వైద్యం చేసుకుంటున్న పేదవారికి వైద్యఖర్చులకోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార ఆర్థికసహాయం అందించి పేదలకు కొండంత అండగా ఉందని అన్నారు. బొంరాస్‌పేట్ మండలానికి చెందిన మొత్తం 18 మంది లబ్ధిదారులకు 9లక్షల 38వేల 5వందల రూపాయాలను అందించారు. పద్మమ్మ రేగడిమైలారం 1లక్ష, అనూషబాయి బాపల్లితాండ 60వేలు, హీరిబాయి గట్టేగానితాండ 1లక్ష, మొగులయ్య బొంరాస్‌పేట్ 1లక్ష, స్వప్న తుంకిమెట్ల 2లక్షలు, రాజశేఖర్ గౌడ్ బొంరాస్‌పేట్ 55వేలు, పాండ్య నాయక్ రేగడిమైలారం 32వేలు, వెంకట్‌లక్ష్మి చిల్‌మూల్‌మైలారం 18వేలు, మంగమ్మ వడిచర్ల 7వేలు, వెంకటయ్య బొంరాస్‌పేట 32వేలు, సూర్యకిరణ్ లగచర్ల 14వేల 5వందలు, సంతోష్‌నాయక్ కాకర్లగండితాండ 24వేలు, సమ్రీన్‌బేగం బొంరాస్‌పేట్ 40వేలు, రాజు లగచర్ల 11వేలు, మహేందర్ నాందార్‌పూర్ 40వేలు, రాములు నాయక్ పూల్యానాయక్‌తాండ 52వేలు, తరుణ్‌కుమార్ ఊరేనికితాండ 28వేలు, నర్సమ్మ రేగడిమైలారం 25వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమీబాయి, కోట్ల యాదగిరి, మహేందర్‌రెడ్డి, దేశ్యానాయక్, యూత్ నాయకులు నరేష్‌గౌడ్, ఎంపిటీసిలు శ్రావణ్‌గౌడ్, నర్సింహనాయక్, నేహ్రూనాయక్, సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, హన్మంతు, సుభాన్‌రెడ్డి, పార్టీ నాయకులు రవిరెడ్డి, నర్సింహనాయక్, ఫరీద్, రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి